నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023 | NALGONDA | పేజీలు : 12 PAGES

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద ప్రధాన జీవనాధారం వరి సాగు. ఇక్కడి పల్లెలు పచ్చగా ఉంటేనే రైతు కుటుంబాలతోపాటు సమీప పట్టణాల్లో వ్యాపారాలు కూడా బాగుంటాయి. కానీ, అందుకు కాలం కలిసి రావాలి. ఎగువన కృష్ణమ్మ పొంగిపొర్లాలి. కాల్వల్లో పరవళ్లు తొక్కుతూ దిగువ వరకూ నీళ్లు రావాలి. క్లిష్ట పరిస్థితుల్లో అయినా అవకాశం మేరకు ఆయకట్టుకు నీళ్లివ్వాలనే ఆలోచన ఉన్న పాలకులు కావాలి.

ఈ వానకాలం అలాంటి ఇబ్బందికర పరిస్థితే ఎదురైంది. కృష్ణా నదికి వరద లేదు. నాగార్జునసాగర్ నిండలేదు. సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలను చూసి రైతాంగం బోరుబావుల మీద ఆధారపడి వరి సాగుకు పూనుకుంది. బీఆర్ఎస్ సర్కారు ఇస్తున్న 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో నాట్లు, పంట కాలం పూర్తి చేసింది. తీరా, పంట పొట్ట దశకు వచ్చే సరికి తడులకు నీటి కొరత ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయకట్టు ఎమ్మెల్యేలు సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో నీటి విడుదలకు ఆదేశాలిచ్చారు.

# పంట పండింది

ట్రాక్టర్ బోరెం వడ్లకు రూ.లక్షా 70వేలకు పైనే..

4లో..



నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతమైన మిర్యాలగూడ మండలం శెట్టిపాలెంలో వడ్లు కోస్తున్న మిషన్

- కాలం కలిసి రాకున్నా సర్కారు చొరవతో గట్టెక్కిన రైతాంగం
- డెడ్ స్టోరేజీకి దగ్గరలో ఉన్నా ఎడమ కాల్వకు నీళ్లు
- ఆయకట్టు ఎమ్మెల్యేల చొరవతో విడుదల
- పొట్ట దశలో వరి పైరుకు ప్రాణం
- పెరిగిన పంట దిగుబడి.. క్వింటాకు రూ.2,800 ధర
- సాగుకు ఊతమిచ్చిన 24గంటల ఉచిత విద్యుత్
- ఉమ్మడి రాష్ట్రంలో ఎడమ కాల్వను ఎండబెట్టి డెల్టాకు నీళ్లు
- సీఎం కేసీఆర్‌కు అన్నదాతల కృతజ్ఞతలు

నాగార్జునసాగర్ జలాశయం డెడ్ స్టోరేజీ 510 అడుగులు కాగా, 525.40 అడుగుల్లోనే నీరున్నా.. రైతాంగం మేలు కోరి సీఎం కేసీఆర్ ఎడమ కాల్వకు నీళ్లిచ్చి పంటకు ప్రాణం పోశారు. దాంతో ఇప్పుడు రైతు చేతికి మంచి పంట వస్తున్నది. ఈసారి చీడపీడలు లేకపోవడం, సన్న వడ్లు అవడంతో మద్దతుకు మించి ధర లభిస్తున్నది. క్వింటాకు రూ.2,800 వరకు ధర పడుతుండడంతో రైతాంగం సంతోషంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఎడమ కాల్వను ఎండబెట్టి డెల్టాకు నీటిని తరలించుకుపోయిన సమైక్య పాలకుల తీరును, స్వరాష్ట్రంలో తెలంగాణ ఆత్మగల్ల బీఆర్ఎస్ సర్కారు చొరవను గుర్తు చేసుకుంటూ సీఎం కేసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు చెప్తున్నారు.

– మిర్యాలగూడ, నవంబర్ 6

# ఆశీర్వదించండి.. సేవకుడిగా పని చేస్తా



పొదుపు సంఘాల మహిళలతో మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత

- యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాబోయే పాలన
- భవిష్యత్ లక్ష్యం సూర్యాపేటలో పారిశ్రామిక హబ్
- ఐటీ పరిశ్రమను మూడు వేలకు విస్తరిస్తాం..
- కాంగ్రెస్ మాయ మాటలు నమ్మితే ఆగమే..
- గత మ్యానిఫెస్టోను వంద శాతం అమలు చేశాం
- బీఆర్ఎస్ సర్కారులోనే మహిళా సంఘాల అభివృద్ధి
- పని చేసే ప్రభుత్వానికి అండగా నిలబడాలి
- పలు సంఘాల సమావేశాల్లో మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

వివరాలు 7లో..

‘ రెండు పర్యాయాలు సూర్యాపేట ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. కారు గుర్తుకు వేసిన ఓటు ఎన్నో అభివృద్ధి పనులు చేసి పెట్టింది. మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి.. మీ సేవకుడిగా పనిచేస్తా’ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. అంత్యోదయ మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం సమావేశం, సూర్యాపేట కార్పెంటర్స్ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాబోయే పాలన ఉండబోతుందని, సూర్యాపేటలో పారిశ్రామిక హబ్ నెలకొల్పుతామని తెలిపారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఆ పార్టీ గెలుపొందడం అంటే తోడేళ్ల మంద గొర్రె పిల్లలపై పడడమేనని సూచించారు.

– సూర్యాపేట టౌన్, నవంబర్ 6

## కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతం

- కొందరు నాయకులు అమ్ముడుపోయినా ప్రజలు బీఆర్ఎస్ వెంటే
- సీఎం కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాల్లో ప్రగతి పరుగులు
- అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

3లో..



కనగల్ మండలం కురంపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన నాయకులు చాడ కిషన్‌రెడ్డి, చకిలం అనిల్‌కుమార్

## మూడోరోజు 10 నామినేషన్లు

దేవరకొండకు 2, నాగార్జున సాగర్‌కు 1, మిర్యాలగూడకు 2, నల్లగొండకు 4, నకిరేకల్‌కు 1 దాఖలు

ఇప్పటివరకు వచ్చినవి మొత్తం 42

3లో..



మర్రిగూడ మండలం యరగండ్లపల్లి కాంగ్రెస్, బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## అభివృద్ధి నిరోధకులకు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ అభ్యర్థిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- మరింత అభివృద్ధి కోసం సమష్టిగా బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

7లో..